(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 180 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 09-04 - 2026 పేజీలు : 6 Digital Edition



## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా

# రూ.41,534 కోట్లు..

కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది.

# సమాజ అభివృద్ధికి చేయి కలపండి



హైదరాబాద్, ఏప్రిల్ 8 :

సమాజాభివృద్ధి కోసం వెచ్చించే నిధులను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా భావించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్ ) నిధుల అంశంపై వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సీఎస్ఆర్ కింద కంపెనీలు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అన్నారు.



## భూ దందా మీది.. నిందలు మా పైనా?

**హరీశ్, కేటీఆర్ ఖబడ్దార్.. మీరు చేసినవన్నీ త్వరలో బయటకొస్తాయి: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 8 నాదర్‌గుల్ భూములకు సంబంధించిన దందా పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. ఆ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వారి హయాంలోనే జరిగాయన్నారు.



## తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. కొత్తగా రెండు విమానాశ్రయాలు..

వరంగల్: తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు.




## ఎమ్మెల్యే హరీశ్ రావుకి భారీ ఊరట.. ఆ పర్యటనకు అనుమతులిచ్చిన హైకోర్టు..

హైదరాబాద్: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. హరీశ్ రావుకు వనపర్తి జిల్లాలో పర్యటించేందుకు అనుమతినిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హరీశ్ రావు పర్యటనకు అనుమతి లేదన్న జిల్లా ఎస్పీ ఆదేశాలను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.



## మరో రెండు వారాల పాటు హార్ముజ్ తెరిచేందుకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : అమెరికా, ఇరాన్ మధ్య సీజ్ ఫైర్ జరిగినట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. రానున్న రెండు వారాలపాటు హార్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్టు ఇరాన్ మినిస్టర్ అబ్బాస్ అరఘ్చి పేర్కొన్నారు.



# 50 శాతం సుంకాలు విధిస్తాం.. ట్రంప్ తాజా హెచ్చరిక

వాషింగ్టన్: ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ణశీఅఋశ్రీ‌ం ‌ుతీబఎజూ) తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తమ దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలపై ఈ టారిఫ్‌లు విధిస్తామన్నారు. ఈ విషయంలో ఏ దేశాన్ని మినహాయించేది లేదని ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే హరీశ్ రావుకి భారీ ఊరట..
## ఆ పర్యటనకు అనుమతులిచ్చిన హైకోర్టు..

హైదరాబాద్: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. హరీశ్ రావుకు వనపర్తి జిల్లాలో పర్యటించేందుకు అనుమతినిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హరీశ్ రావు పర్యటనకు అనుమతి లేదన్న జిల్లా ఎస్పీ ఆదేశాలను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. గొల్లపల్లి రిజర్వాయర్‌ను వ్యతిరేకిస్తూ స్థానిక రైతులు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, వారికి మద్దతుగా మాజీ మంత్రి అక్కడి పర్యటించి భారీ బహిరంగ సభ పెట్టాలని నిర్ణయించారు.

ఈ సభకు తొలుత జిల్లా ఎస్పీ అనుమతులు ఇచ్చారు. అనంతరం అకస్మాతుగా అనుమతులు రద్దు చేస్తున్నట్లు బుధవారం నాడు ప్రకటించారు. దీనిపై ఆగ్రహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తొలుత అనుమతులు ఇచ్చి ఆపై నిరాకరించారంటూ పిటిషన్ వేశారు. సభకు అనుమతులు ఇప్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై నేడు ధర్మాసనం విచారణ చేపట్టగా.. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే హరీశ్ రావుకి అనుమతి నిరాకరించినట్లు పోలీసుల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు అనుమతి తీసుకున్నా చివరి నిమిషంలో నిరాకరించారని హరీశ్ రావు తరపు న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం సభకు పర్మిషన్ ఇస్తూ ఆదేశాలిచ్చింది.

## 50 శాతం సుంకాలు విధిస్తాం..
## ట్రంప్ తాజా హెచ్చరిక

వాషింగ్టన్: ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఱశీఝఞ్రీఏ ఎతీబఎజూ) తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తమ దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలపై ఈ టారిఫ్‌లు విధిస్తామన్నారు. ఈ విషయంలో ఏ దేశాన్ని మినహాయించేది లేదని ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు పేర్కొన్నారు.

ఇరాన్‌తో కుదిరిన ఒప్పందంలో భాగంగా యురేనియం ఎన్రిచ్‌మెంట్ ప్రోగ్రాంను నిలిపివేసేందుకు ఆ దేశం అంగీకరించిందని ట్రంప్ దీనికి ముందు ప్రకటించారు. తాజా పరిణామాలను పాలనాపరమైన మార్పుగా పేర్కొన్నారు. ఇరాన్‌పై సుంకాలు, ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించేందుకు ఆదేశంతో చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఆ దేశంలో కలిసి చేస్తామన్నారు. అణుకేంద్రాలపై దాడుల వల్ల ఏర్పడిన వ్యర్థ పదార్థాలను ట్రెహ్రాన్ సహాయంతో వెలికితీసి తొలగిస్తామని చెప్పారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలోని 15 అంశాల్లో చాలామటుకు ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. మిలటరీ లక్ష్యాలను తాము దాదాపు సాధించినట్టు ప్రకటించారు.

## మరో రెండు వారాల పాటు హార్ముజ్ తెరిచేందుకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : అమెరికా, ఇరాన్ మధ్య సీజ్ ఫైర్ జరిగినట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. రానున్న రెండు వారాలపాటు హార్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్టు ఇరాన్ మినిస్టర్ అబ్బాస్ అరఘ్చి పేర్కొన్నారు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని ధ్రువీకరించబడింది. సాంకేతిక పరిమితులను పరిగణలోకి తీసుకుంటూ.. ఇరాన్ ఆర్మీ కోఆర్డినేషన్ తో కాల్పుల విరమణ అమలులో ఉండనున్న 14 రోజులు హార్మూజ్ జలసంధిని రీఓపెన్ చేస్తునట్టు ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్ తమపై దాడులు నిలిపివేస్తే తమ ఆర్మీ కూడా దాడులు నిలిపివేస్తుందని అన్నారు. ఇరాన్ 10 పాయింట్ల ప్రతిపాదనపై చర్చించేందుకు అమెరికా అంగీకరించిందని తెలియజేసారు.

## తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్..
## కొత్తగా రెండు విమానాశ్రయాలు..

వరంగల్: తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు.రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు.

ఇదే విషయంపై మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# సమాజ అభివృద్ధికి చేయి కలపండి

హైదరాబాద్, ఏప్రిల్ 8 :

సమాజాభివృద్ధి కోసం వెచ్చించే నిధులను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా భావించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్ ) నిధుల అంశంపై వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సీఎస్ఆర్ కింద కంపెనీలు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, జలవనరుల సంరక్షణకు ప్రాధాన్యమిస్తోందని తెలియజేశారు. కంపెనీలు వీటితోపాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకుని వాటికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని కోరారు. ప్రభుత్వం, కంపెనీలు కలిపి చేసే వ్యయంతో రాష్ట్ర విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను అందుకునేలా తయారుచేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టే ఖర్చును తాము భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్‌లోనే 44 శాతం మంది ఉన్నారని, వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్నిరకాల మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటివరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించామని, కంపెనీల ప్రతినిధులు ఆ ప్రత్యేక కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలన్నారు.

కంపెనీలు తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జలవనరులు, నైపుణ్యశిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా ఏ విభాగానికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. కంపెనీలకు కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాగా, విద్యాభివృద్ధికి రహేజా గ్రూప్ రూ.50కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10కోట్ల చొప్పున కేటాయించేందుకు ముందుకువచ్చాయన్న సీఎం వారికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ.. సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటివరకూ ఎవరూ ఇలా తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. పాఠశాల విద్య, ఆస్పత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు కంపెనీల ప్రతినిధులు ఆసక్తి చూపారు. ఈ సమావేశంలో రహేజా ఫౌండేషన్ తరపున శ్రావణ్‌కుమార్, రాంకీ నుంచి దాక్షాయణి ఆళ్ల, యశోద ఆస్పత్రికి చెందిన డాక్టర్ గోరుకంటి సురేందర్‌రావు, గోరుకంటి ఫల్గుణ్‌రావు, మేఘా నుంచి సుధారెడ్డి, అపోలో తరపున అపర్ణారెడ్డి, కామినేని భాస్కర్‌రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్‌రెడ్డి, నాదం ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం**
**సీఎం రేవంత్‌ను కలిసిన**
**టాటా లాక్‌హీడ్ సంస్థ ఎండీ**

హైదరాబాద్, ఏప్రిల్ 8:

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నామని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఎయిరోస్ట్రక్చర్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ఎండీ టిమ్ రైఫిల్ ప్రకటించారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తమ సంస్థ కార్యాకలాపాల విస్తరణ, నూతన పెట్టుబడుల అంశంపై ఇరువురి మధ్య కీలక చర్చలు జరిగాయి. భారీ సరుకు రవాణా విమానాలైన సీ130జే సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) యూనిట్‌ను లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ భారత్‌లో ఏర్పాటుచేస్తోంది. అంతర్జాతీయ అవసరాల కోసం అమెరికాకు చెందిన ఎఫ్-16 యుద్ధవిమానాల రెక్కలను ఉత్పత్తి చేసేందుకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎ?సఎల్)తో లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోనూ పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది.

### సీఎంతో ఘనా హైకమిషనర్ భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 8:

భారత్‌లోని రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరిడాన్సో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైకమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చిన ఆయన.. సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఘనా - తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని హైకమిషనర్ ఆకాంక్షించారు. విద్య, శాస్త్ర, సాంకేతిక, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరారు. ఈ అంశాలపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని సీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది.రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# భూ దందా మీది.. నిందలు మా పైనా?

**హరీశ్, కేటీఆర్ ఖబడ్దార్.. మీరు చేసినవన్నీ త్వరలో బయటకొస్తాయి: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 8 నాదర్‌గుల్ భూములకు సంబంధించిన దందా పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. ఆ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వారి హయాంలోనే జరిగాయన్నారు. దందాలన్నీ వారు చేసి.. నిందలు తమ ప్రభుత్వంపై మోపుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీకి చెందిన పత్రికలో తొలుత.. జాగీర్‌లోకి ఓ పెద్ద నిర్మాణ సంస్థ అడుగు పెట్టిందంటూ రాశారని, అనంతరం ఆ నిర్మాణ సంస్థతో వారికి డీల్ కుదరడంతో పొంగులేటి కబ్జా అంటూ రాశారని తెలిపారు. వారి బురదను తమ ప్రభుత్వంపై చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ నేతలు భూములను దోచుకున్నారని ఆరోపించారు. పొంగులేటి బుధవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “నాదర్‌గుల్ సర్వే నంబరు 613లో ఉన్న 373 ఎకరాలను యునైటెడ్ ల్యాండ్ మార్క్స్, ఆల్ఫా ఎస్టేట్స్, ఒమేగా డెవలపర్స్ అనే మూడు సంస్థలకు 2014 సెప్టెంబరు 1న రిజిస్ట్రేషన్ చేశారు. ఆ డాక్యుమెంట్లను 2016 సెప్టెంబరు 24న మ్యుటేషన్ చేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది ఎవరు?” అంటూ ధ్వజమెత్తారు. కోర్టు కేసు ఉంటే కనీసం వారు కౌంటర్ వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కౌంటర్ దాఖలు చేశామని చెప్పారు. పత్రికను అడ్డుపెట్టుకుని అవాస్తవాలు రాస్తున్నారని మండిపడ్డారు.బావ బావమరుదులు పెద్ద నిర్మాణ సంస్థ అధినేతను రహస్యంగా కలుసుకుని.. వారి వాటాపై స్పష్టత వచ్చాక తనపై నింద మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు భూమిపై కొన్నిసార్లు ప్రభుత్వ భూమి అని, మరికొన్నిసార్లు ప్రైవేటు భూమి అని 2004 నుంచి వివాదాలు నడుస్తున్నాయని పొంగులేటి తెలిపారు. కోర్టు కేసులు నడుస్తున్నాయని, పోలీసుల సహకారంతో భూమిని స్వాధీనం చేసుకున్న సందర్భాలూ గత ప్రభుత్వంలో జరిగాయన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వమే 3 సంస్థలకు రిజిస్ట్రేషన్ చేసిందన్నారు. ఈ ఫైళ్లపై సంతకాలు చేసింది మీరు కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. 2021 ఫిబ్రవరి 10న ఆ భూముల్లో రోడ్లు, రేకుల ప్రహరీలు లేవని, 2021 డిసెంబరు 5 నాటి గూగుల్ చిత్రం చూస్తే కొన్నిచోట్ల రోడ్లు, రేకుల ప్రహరీ కనిపిస్తాయని, 2022 జనవరి 17 నాటికి భూమిలో పూర్తిగా రేకులతో ప్రహరీ, రోడ్లు ఏర్పడ్డాయంటూ గూగుల్ చిత్రాలను మంత్రి ప్రదర్శించారు. తమ సర్కారు వచ్చాక నాలా కన్వర్షన్ కోరి తే చేయబోమని తిరస్కరించామన్నా రు. ఈ భూముల వివాదంపై 2022లో కొంత మంది సుప్రీంకోర్టులో కేసు వేస్తే.. నాటి పాలకులు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కౌంటర్ దాఖలు చేశారన్నారు. నాదర్‌గుల్ భూముల విషయంలో కేసీఆర్‌కు ఆత్మీయుడైన బీఆర్ఎస్ పత్రికలోని ముఖ్యుడికి ఆత్మకు కోట్ల రూపాయలు ముట్టాయన్నారు. మొదటి రోజు ఓ పెద్ద నిర్మాణ సంస్థ ఎంట్రీ అని రాసిన ఆ పత్రిక.. మూడో రోజు పొంగులేటి కబ్జా అని రాయడంలో ఉ న్న ఆంతర్యమేంటి? బావాబామ్మర్దులు ఇద్దరికీ పెద్ద నిర్మాణ సంస్థ అధినేతకు మధ్య రహస్య డీల్ కుదరడం.. వాటా ఇస్తామని హామీ ఇవ్వడం కారణం కాదా? అని ప్రశ్నించారు. శకుని కుమారుడు, మేఘాకు మధ్య డీల్ కుదరడంతో.. తన పరిస్థితేంటని భావించిన అబద్ధాలరావు .. వానర సైన్యాన్ని వెంటబెట్టుకుని.. భూముల్లో రూ.7 వేల కోట్ల స్కామ్ జరిగిందంటూ తనపై ఆరోపణలు చేశారని చెప్పారు.

నాదర్‌గుల్ భూములు గతంలో 22ఏ జాబితాలో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా 22ఏ జాబితాలోనే ఉన్నాయని తెలిపారు. వట్టినాగులపల్లి భూ వివాదం షా కుటుంబ పంచాయితీ అని పొంగులేటి తెలిపారు. 60-70 ఏళ్ల క్రితం ఆ కుటుంబం భూములు కొనుగోలు చేసిందని, ఆహోం ఈహోం నిర్మాణ సంస్థకు, షా కుటుంబంలోని ఓ వ్యక్తికి మధ్య ఉన్న వివాదాన్ని ప్రభుత్వానికి అంటగడుతున్నారని మండిపడ్డారు. ఆహోం ఈహోం నిర్మాణ సంస్థ తీసుకున్న భూమికి పక్కనే ఉన్న భూమిని మరో సంస్థ తీసుకుందని, దాంట్లో తన కుమారుడికి భాగస్వామ్యం ఉండటంతో వివాదం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓఆర్ఆర్ భూసేకరణ సమయంలో షా కుటుంబం భూమిలో కొంత తగ్గిందన్నారు. ఆ హోం.. ఈ హోం సంస్థ గత పాలకుల అధికార అండతో కొంత స్థలానికి ఫెన్సింగ్ వేసిందని చెప్పారు. వారి వాటాగా 21.28 ఎకరాలను చూపుతున్నారని, అయితే ఓఆర్ఆర్‌లో పోయిన భూమి ఈ 21.28 ఎకరాల్లోనే ఉన్నా.. దానిని కాపాడుకునేందుకు కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. 2023 ఆగస్టు 19న ఈ భూమి 111 జీవో పరిధిలో ఉందని, దానిని ఆ హోం.. ఈ హోం సంస్థ నాలా కన్వర్షన్ చేయించుకుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత పాలకుల సహకారంతో ఈ పని జరిగిందని.. కేసు కోర్టు పరిధిలో ఉందని, త్వరలోనే అన్ని వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. తన కుమారుడిపై కేసు నమోదైనా.. తాను అడ్డుపడలేదని, అది తన చిత్తశుద్ధి అని చెప్పారు.

బడ్జెట్ సమావేశాల్లో పచ్చి అబద్ధాలు చెప్పారు“బడ్జెట్ సమావేశాల్లో అబద్ధాలరావు, డ్రామారావు పచ్చి అబద్ధాలు చెప్పారు. కొత్వాల్‌గూడ క్రషర్‌కు, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధం లేదు” అని మంత్రి అన్నారు. గతంలో జరిగిన ధరణి అక్రమాలు త్వరలో వెలుగులోకి వస్తాయన్నారు. “రాఘవ సంస్థ మోచేతి నీళ్లు తాగిన విషయాన్ని మరిచిపోయారా? రూ.కోట్లు పార్టీకి ఇచ్చిన విషయం తెలియదా?” అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో మైనింగ్ అక్రమాలపై విచారణకు సీఎం సీఐడీ విచారణకు ఆదేశించారని, 2014 నుంచి 2026 వరకు ఏం జరిగిందో అన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయన్నారు. ‘హరీశ్‌రావు, కేటీఆర్ అండర్‌లైన్ చేసుకోండి.. ఖబడ్దార్. నా తప్పులను నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా. గుమస్తా పత్రిక జాతకం కూడా త్వరలో బయటకు వస్తుంది’ అని పొంగులేటి హెచ్చరించారు.

## విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బుగ్గలు వేపించిన గ్రామ సర్పంచ్....




**చింతకాని ఏప్రిల్ 08 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు:**

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో బుధవారం నాడు విద్యుత్ స్తంభాలు ఎల్ఈడి బల్బులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ..ఎల్ఈడి బల్బులు స్ట్రీట్ లైట్లు గ్రామాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గిస్తాయి.పాత విద్యుత్ బల్బుల స్థానంలో ఎల్ఈడి లను మార్చడం వల్ల విద్యుత్ ఆదా అవుతుంది. నిర్వాహణ భాగంగా పగలు వెలిగే వీధి దీపాలను నిరోధించడానికి పంచాయతీ సిబ్బంది సకాలంలో ఆన్/ఆఫ్ చేయాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత.



**-సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో కొంఢ్ర రాములు, సుశీల కుమారుడు కొంఢ్ర వెంకన్న అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. వారి కుటుంబానికి దిశదినకర్మలకు సహాయంగా యాభై కేజీల బియ్యం సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుంచు మమతా సాయికిరణ్, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సీతారాములు, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనిషా, బాదావత్ లాల్య నాయక్, గుగులోత్ అనూష వెంకటేష్, గుగులోత్ భద్రు నాయక్, సపవత్ అనిత రాందాస్, గ్రామ అధ్యక్షులు గంగావత్ రవి నాయక్,గ్రామ నాయకులు చెరుకుపల్లి రవి, చాట్ల వెంకన్న, జీనుగు వెంకన్న, గుగులోత్ అమర్సింగ్, గుగులోత్ మహేష్, స్వరూపరాణి, రాజమ్మ, జీనుగు ఉపేందర్, సంతోష్,హరీష్, బాబురావు, బారిగేలా రాములు, చెరుకుపల్లీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు.



**చింతకాని ఏప్రిల్ 08 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండలం నేరడ గ్రామంలో గోగుల రాంబాబు విజయ దంపతుల కుమార్తె అనూష వివాహ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ మండల నాయకులు గోగుల ఆది,గూనుగుంట్ల వెంకన్న, అమడాల వెంకటేష్,గ్రామ నాయకులు గోగుల వెంకన్న, గుత్తికొండ శంకరరావు,గోగుల నాగరాజు, దోమకొండ హుస్సేన్, పెరిక అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ పాండే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**




1857 ప్రాప్రధమ స్వాతంత్ర్య సంగ్రామానికి అంకురార్పణ చేసిన వీర జవాన్ మంగళ్ పాండే.అయన వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి,తన ప్రాణాలను అర్పించిన మంగళ్ పాండే దేశభక్తి,ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారన్నారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఏప్రిల్ 8,1857న మంగళ్ పాండేను బ్రిటిష్ వారు బారక్‌పూర్‌లో ఉరితీశారు.ఆవు,పంది కొవ్వుతో కూడిన ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్ వాడటానికి నిరాకరించి,మార్చి 29,1857న బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు చేశారు.

ఈ ఘటన 1857 సిపాయిల తిరుగుబాటుకు,తద్వారా భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్న పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

### చింతకాని మండల తెలుగు రైతు సంఘం మరియు మండల టిడిపి పార్టీ డిమాండ్.




**చింతకాని ఏప్రిల్ 08 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలోని బుధవారం నాడు టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చింతకాని మండలంలో రైతులు పండించిన మొక్కజొన్నలు 26 క్వింటాల వరకే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం విధించిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని రైతుల దగ్గర ఉన్న మొక్కజొన్నలు మొత్తం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరానికి 40 నుంచి 50 క్వింటాల్ దిగుబడి వస్తే కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటన ఇవ్వడం వల్ల మిగతా పంట ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారన్నారు.ప్రైవేట్ వ్యాపారస్తులు కేవలం 1800 రూపాయల ధరకే కొనడం వల్ల రైతు కింటాకు 600 రూపాయల దాకా నష్టపోవాల్సి వస్తుంది.వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతు దగ్గర ఉన్న గింజతో సహా కొనుగోలు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి పెట్టుబడి పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులు దగ్గర బ్యాంకు దగ్గర అప్పులు తెచ్చి ప్రయాసలు కూర్చి పంట పండిస్తే కౌలు రైతుల వద్ద కూడా ఆంక్షలు విధిస్తున్నారని వెంటనే కౌలు రైతులు కూడా ఆదుకోవాలని మండల టిడిపి ఉపాధ్యక్షులు ననక రామారావు తెలియపరిచారు.నాగులవంచ,పాతర్లపాడు పొద్దుటూరు, తదితర గ్రామాల్లో వెంటనే మార్క్ ఫెడ్ కేంద్రాలను తెరచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని ఏటుకూరి రవి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ననక గోపాలరావు, బండి ప్రసాద్, కూచిపూడి సతీష్,కేతపోయిన సురేష్, పొనుగోటి బాబు రావు,కిలారి గోపి,పొనుగోటి మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్.







**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**

శ్రీ చైతన్య ఈటెక్నో స్కూలులో స్మార్ట్ లివింగ్ హ్యాపీ క్లబ్ 2.0లో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు,తాతయ్యలు, అమ్మమ్మలు,నానమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల చేత పాదపూజను చేయించుకొని వారికి ఆశీస్సులు అందజేశారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు..అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మాధర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో విద్యతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. వారికి తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు.శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా..పిల్లల్లో నైతిక విలువలను కూడా పెంపొందింప చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు,తల్లిదండ్రులకు,సిబ్బందికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డీజిఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జి మల్లేశం, కుమారస్వామి,ఏవో సుధాకర్,పి ఈ టీ లు యాకయ్య,రాకేష్, క్లాస్ టీచర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ సమ్మె ప్రారంభం.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**




మహబూబాబాద్ జిల్లాలో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె ప్రారంభమైంది.సుమారు 150 మందికి పైగా ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు,దీనివల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది.ఆర్టిజన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం,అన్మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించడం, వేతన సవరణ వంటి డిమాండ్లు, కోసం ఈ ఆందోళన చేపడుతున్నట్లు ఉద్యోగులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్లందరినీ విద్యుత్ సంస్థల ఉద్యోగులుగా గుర్తించి, రెగ్యులరైజ్ చేయాలి.విద్యార్హతల ఆధారంగా పదోన్నతులు కల్పించాలి.

సమాన పనికి సమాన వేతనం,ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో టిజిఎన్పీడీసీఎల్ టీవీ జెఎసి చైర్మన్ ధారావత్ సికిందర్,ఉమ్మడి జిల్లా చైర్మన్ సలీం పాషా,కంపెనీ నాయకులు రాంబాబు,వెంకట నరసన్న,రాష్ట్ర నాయకులు చింత ఎల్లయ్య, మొహబ్బత్ జిల్లా చైర్మన్ జిల్లా అశోక్, కన్వీనర్ పెద్ది భాస్కర్,డివిజన్ చైర్మన్ ఎండి మసూద్ పాషా,కనుల కన్వీనర్ నిరుడువెంకటేశ్వర్లు,కుమార్, మిగతా ఆర్టిసన్ లు అన్మ్యాండ్ గంగరాజు, సురేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండాలో వికసిత్ భారత్ జి రామ్ జి పనులు ప్రారంభించిన సర్పంచ్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**



జగ్గుతండా గ్రామంలోని బంజారాతండా సమీపంలో ఉన్న తురుకొనికుంటలో వికసిత్ భారత్ జి రామ్ జి పనులు జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ జయంతి మాట్లాడుతూ...కూలిలందరు పనీ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని అలాగే వేసవికాలం కావడంతో త్వరగా వచ్చి పనీ ప్రారంభం చేసి ఎండలు ఎక్కువ కాకముందే పనీ కాలం పూర్తి చేసి త్వరగా ఇంటికి వెళ్లాలని అన్నారు.అందరు కూడా తగినంత నీరు త్రాగుతూ శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని అన్నారు.

పనీ ప్రదేశంలో కూలీలకు త్రాగు నీరు కూడా అందుబాటులో ఉంచాలని సిబ్బందికీ సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,గ్రామ సెక్రెటరీ శ్రీహరి,గ్రామ యువకులు సమ్మయ్య,ఎల్లయ్య, నాగేంద్ర చారి,నాగబాబు,సునీల్, యాకేష్,ఫీల్డ్ అసిస్టెంట్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ లింగా నాయక్.



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 8.**

బయ్యారం మండలంలోని కోయగూడెం గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ లింగా నాయక్ పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇటీవలే అనారోగ్యంతో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు మంజూరు కావడంతో గ్రామంలో లబ్ధిదారులకు చెక్కులను సర్పంచ్ లింగా నాయక్ బుధవారం అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెక్కులు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కనకయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు ఇరువైపులా తుమ్మ చెట్లు పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్ 08 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో రేపల్లెవాడ గ్రామంలో బుధవారం నాడు రేపల్లెవాడ నుంచి పలు గ్రామాలకు వెళ్లే రహదారి వెంట రోడ్డుకు ఇరువైపులా చెట్లు పేరుకుపోయాయి. మండలంలోని రేపల్లెవాడ , పాతర్లపాడు తో పాటు పలు గ్రామాలకు రోడ్లకు ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగాయి. దీంతో రోడ్డు వెంబడి వెళ్ళే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. చెట్ల కొమ్మలు రోడ్డు మీదకు రావడం తో వాహనదారులకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో చెట్ల కొమ్మలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబిక ఈరోజు జెసిబి సహాయంతో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచికి గ్రామ ప్రజలు మరియు వాహనదారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడిపల్లి అంబికా, రాంప్రసాద్ ఉప సర్పంచ్, బంధం చిన్నకృష్ణ వార్డు సభ్యులు, మడిపల్లి మల్లేశ్వరరావు,గ్రామ సెక్రెటరీ రామారావు, మరియు పాతర్లపాడు రేపల్లెవాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నమండవ గ్రామంలో సురక్షిత మాతృత్వం సేఫ్ మదర్ హుడ్ అవగాహన



**చింతకాని ఏప్రిల్ 08 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు:**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ తెలంగాణ ప్రభుత్వం వారు ఏప్రిల్ 6 నుంచి 11వ తేదీ వరకు హెల్త్ వీక్ గా ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు చిన్న మండవ గ్రామంలోని ఎస్సి కాలనీలో గల అంగన్వాడి సెంటర్లో సురక్షిత మాతృత్వం సేఫ్ మదర్ హుడ్ నిర్వహించడం జరిగింది. ఇందులో గర్భిణీ స్త్రీలకు సంబంధించి ఎర్లీ రిజిస్ట్రేషన్ హాయ్ రిస్క్ ప్రెగ్నెన్సీ న్యూట్రిషన్ ఫ్యామిలీ ప్లానింగ్ మెథడ్స్ ప్రెగ్నెన్సీ లో కలిగే రక్తహీనత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చిన్నమండవ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ,వార్డ్ మెంబర్స్ గుండ్ల బేబీ రాణి , గుండ్ల కళ్యాణి గుండ్ల భద్రమ్మ , సొంపొగు రమణమ్మ ,అంగన్వాడీ టీచర్స్ నిర్మల జ్యోతి, ఏఎన్ఎం లలిత కుమారి, ఆశా వర్కర్స్,పిడిఎమ్ఓ, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలులో మొక్కజొన్న సబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరిన రైతులు

**-మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకు వెళ్తాననీ హామీ ఇచ్చిన చావా శివరామకృష్ణ**

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 8**
**( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి**



తిరుమలయపాలెం మండలం పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పెట్టాలని పరిసర ప్రాంతాలైన పాపాయిగూడెం ఎదుల చెరువు బీచురాజుపల్లి తండా బాలాజీ నగర్ తండా రమణ తండా బలరాం తండా రైతులు ఈ విషయమై పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ నీ కలిసి ప్రత్యక్షంగా పరిస్థితిని వివరించగా వారు సానుకూలంగా స్పందించి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరూ దయాకర్ రెడ్డి తో మాట్లాడి స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ కాంగ్రెస్ మండల నాయకులు గుగ్గిళ్ళ అంబేద్కర్ పుసులూరి సురేష్ గూగులోతు వీరన్న షేక్ సైదా ఇస్లావత్ రవి జాల కిరణ్ చామకూరి సాయి రైతులు గంధసిరి శ్రీను మాలోతు ఉపేందర్ బానోతు శ్రీను గూగులోతు వెంకన్న వీరయ్య ధరావత్ ఉపేందర్ పుల్లకాని రమేష్ వెంకటేశ్వర్లు చెక్కల వీరన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ

**-- గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం**

**-ప్రకృతి వైద్యులు డాక్టర్ గుంతేటి కనకలక్ష్మి**

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 8**
**( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి**



తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రకృతి వైద్యశాల వైద్యురాలు డాక్టర్ పి. కనకలక్ష్మి ఆరోగ్యం, తల్లి--పిల్లల సంరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతరం పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించడం, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, గర్భధారణ కాలంలో అధిక శ్రమ చేయకూడదని సూచించారు. అలాగే పిల్లలకు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, బాలింతలు తగిన విశ్రాంతి తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి--శిశువు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఎ. నాగలక్ష్మి, ఆరోగ్య విద్యాధికారి ప్రేమలత, ఆయుష్ ఔషధ నిర్వాహకుడు పి. నరేష్, గ్రామ ఆరోగ్య అధికారి బి. వెంకటరాజు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం. ఏపిఎం కే. వెంకటేశ్వర్లు....

**బోనకల్ ఏప్రిల్ 08 ప్రజావేదిక ప్రతినిధి: సుమన్**



ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశను సారముగా ( 2025-26) సీజన్ లో భాగంగా బోనకల్ మండలం లోని ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,బోనకల్ ఎమ్మార్వో రమాదేవి, గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి వాళ్ల చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఐకెపి ఎపిఎం కే.వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకం 2389 రూపాయలు, కామన్ రకం 2369 ఉంటుందని తెలిపారు.వరి ధాన్యం రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో జరిగిన కొనుగోళ్ల కేంద్రాల ప్రారంభోత్సవంలో బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, రావినూతల గ్రామ సర్పంచ్ బద్రునాయక్, చిరునోముల గ్రామ అధ్యక్షుడు గోడ నరసయ్య శాస్త్రి, సి సి వెంకట్ రావమ్మ, ఏ ఈ ఓ రజిత, త్రివేణి, రేణుక మరియు ఆయా గ్రామాల రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్

**బోనకల్ ఏప్రిల్ 08 ప్రజావేదిక ప్రతినిధి:సుమన్**



స్థానిక షైన్ హై స్కూల్ లో కిండర్ గార్టెన్ విద్యార్థుకు గ్రాడ్యుయేషన్ డే చాలా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్ ని జారీ చేసారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ చిన్నారులను అభినందించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లలకి మంచి ప్రోత్సాహకం గా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ దేగల వేలాద్రి, కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఉప్పుగశీట్ల కమల, మోర్ల ఉమారాణి, షేక్ రుక్సానా, కేసరి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్



బోనకల్ ఏప్రిల్ 08 ప్రజావేదిక ప్రతినిధి:సుమన్

స్థానిక షైన్ హై స్కూల్ లో కిండర్ గార్టెన్ విద్యార్థుకు గ్రాడ్యుయేషన్ డే చాలా ఘనంగా నిర్వహించారు.చిన్నారులు ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్ ని జారీ చేసారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ చిన్నారులను అభినందించారు.ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లలకి మంచి ప్రోత్సాహకం గా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ దేగల వేలాద్రి, కిందర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఉప్పుగశీట్ల కమల, మోర్ల ఉమారాణి, షేక్ రుక్సానా, కేసరి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా ధారావత్ సైదులు



**- నియమక పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు. రమేష్**

అనంతగిరి ఏప్రిల్ 8 ప్రజావేదిక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి జైలు జీవితం అనుభవించిన ధారావత్ సైదులు ని అనంతగిరి మండలం ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునిగా, ఉపాధ్యక్షురాలు రాజ్యం , ప్రధాన కార్యదర్శి. బచ్చల. సుధాకర్ లను నియమించారు ఈ సందర్భంగా గుండెపంగు.రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు అండగా ఉండాలని, ఉద్యమకాల సమయంలో జైలు జీవితం అనుభవించిన వారికి మద్దతుగా నిలవాలని, అందరిని ఐక్యం చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న ఉద్యమకాలందరి కొరకు పాటుపడాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఏనుగుల ఏలేశ్వరావు, కోదాడ మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు, తోటపల్లి నాగరాజు, కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండల వ్యాప్తంగా పలు ధాన్య కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన కల్లూరుఎమ్మార్వో, వ్యవసాయ అధికారి. రూప



కల్లూరుఏప్రిల్ 8 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి

కల్లూరు మున్సిపాలిటీ లోని మండల పరిధిలో సీఈఓ యాదాద్రి ఆధ్వర్యంలో మరియు, కోర్లగూడెం సొసైటీ సీఈవో ఆధ్వర్యంలో, పేరువంచ గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారభించిన కల్లూరుమండల తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు, వ్యవసాయ అధికారి, రూప, మున్సిపాల్ చైర్మన్, డి.మోహన్ నాయక్, మార్కెట్ కమిటీ,చైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి,ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్ కోటీశ్వరి, కౌన్సిలర్లు, ఉబ్బన రాంబాబు, భూక్యరాశీభాయ్,దాసరి.సుధారాణికిష్టంశెట్టి.కొండలు, యాస శ్రీకాంత్, పేరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి,ఉపసర్పంచ్ పరిమికృష్ణవేణిభరత్,నారాయణపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి కందాల రాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్,హరి ప్రసాద్, నాగరాజు,సొసైటీ సిబ్బంది నవీన్,సౌజన్య,సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి,కీసర రవీందర్ రెడ్డి,కీసర శ్రీనివాస్ రెడ్డి ,రెవిన్యూ సిబ్బంది,వార్డు మెంబెర్ బడుగు వెంకటేశ్వర రావు, మంచాల మాధవ్ రావు, కోట ఉపేంద్ర,రైతులు పాల్గొన్నారు.



# పట్టపగలే దొంగలు హల్ చల్....

**-తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని పట్టపగలే దొంగలు చోరీలకు పాల్పడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి.**

తల్లాడ, ఏప్రిల్ 8, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పరిధిలో బుధవారం జరిగిన చోరీ స్థానికంగా భయాందోళనలకు దారితీసింది. తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం వెళ్లే రోడ్డులో నివాసం ఉంటున్న షేక్ జమాల్ ఇంటి తలుపు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 5.5 తులాల బంగారం 25 తులాల వెండి పట్టీలు 30 వేల నగదును దొంగలు అపహరించారు. దొంగలించిన ఆభరణాల విలువ సుమారు 7 లక్షల ఉంటుందని బాధితుడు పోలీసులకు తెలిపాడు చోరీ జరిగిన సమయంలో ఇంటి యజమాని షేక్ జమాల్



బిల్లుపాడు గ్రామంలో వివాహ వేడుకకు వెళ్లగా అతని తల్లి కూలి పనికి వెళ్లడంతో ఇంటిలో ఎవరూ లేని పరిస్థితిని దొంగలు అవకాశంగా చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై బానోత్ వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దాన్యం కొనుగోలు కేంద్రశీ ప్రారంభించిన కల్లూరు తహసిల్దార్ బ్రహ్మేశ్వరరావు

కల్లూరు ఏప్రిల్ 8 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి

కల్లూరు మండల పరిధిలోని కోర్లంగూడెం సొసైటీ ఆధ్వర్యంలో పేరువంచ, నారాయణ పురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారభించిన కల్లూరు మండల తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని, ప్రభుత్వం రైతుల కోసం ఇచ్చే మద్దతు ధర సకాలంలో మీ ఖాతాలలో వేస్తారని తెలియజేశారు. ధరల విషయంలో దళారులు చేతులలో మోసపోకండి, ఎంతో కష్టపడి శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో అమ్ముకోవడం వల్ల రైతు నష్టపోడు.అని రైతులకు



వివరించారు. ఈ కార్యక్రమం లో పేరువంచ గ్రామ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి కందాల రాజు,సొసైటీ సిబ్బంది నవీన్,సౌజన్య,ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి, గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,భరత్, రెవిన్యూ సిబ్బంది,వార్డు నెంబర్ బడుగు వెంకటేశ్వర రావు.రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా షేక్ బడే సాహెబ్ నియామకం

ఖమ్మం ఏప్రిల్ 8 ప్రజా వేదిక న్యూస్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ లో దూదేకుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ కు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ నగర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి కి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కి డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి కాంగ్రెస్ నాయకులందరికీ కూడా వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.వారికి ఇచ్చిన నగర ప్రధాన కార్యదర్శి పదవికి శక్తి వంచన లేకుండా పనిచేసే రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని షేక్ బడే సాహెబ్ తెలిపారు.




## మనం ఏర్పాటు చేస్తున్న ప్రతి చలివేంద్రం...ఒక సమాజానికి గౌరవం

**-మనం ఏర్పాటు చేస్తున్న ప్రతి చలివేంద్రం...**

ఒక కుటుంబానికి ఆశ,ఒక ప్రయాణికుడికి ఉపశమనం,ఒక సమాజానికి గౌరవం తీసుకొస్తుందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.. "ప్రజల దాహం తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగండ్ల డివిజన్ నాయకులు మల్లికార్జున్ యాదవ్ (దయాకర్) ఆధ్వర్యంలో గుల్మోహర్ పార్క్ కాలనీ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు..




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:
"ఈ తీవ్ర గ్రీష్మ కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది నిజమైన మానవ సేవ అని,దాహంతో అలమటించే వారికి చల్లని నీళ్లు అందించడం కంటే గొప్ప దానం లేదు అని,మనం చేసే చిన్న సహాయం కూడా ఎవరికో పెద్ద ఆశగా మారుతుందని,అందుకే ప్రతి ఒక్కరూ చలివేంద్రం ఏర్పాటు చేసి,సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఖాసిం సర్,నాయకులు పులిపాటి శ్రీనివాస్,డి రాజు,పాండురంగారావు,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,శివ గౌడ్,యాదగిరి,లక్ష్మణ్,జగదీష్,భాస్కర్ చారి,జయసాయి,రమేష్ యాదవ్,సతీష్ చారి,శ్రీ కృష్ణ అధ్యక్షులు ఆదిత్య ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివనంద రెడ్డి,భరత్,సాయి,మూర్తి,మహిళలు రామేశ్వరమ్మ,రాధ,జయ రెడ్డి,రజిత రెడ్డి,లక్ష్మి,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు..